తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025 | సంపుటి-1 సంచిక-285 పేజీలు-12

The Largest Readers Local Digital Daily


## గ్రూప్-1 లో మెరిసిన
# మెదక్ బిడ్డ

- తొలి ప్రయత్నంలోనే విజయతీరాలకు
- డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన దొంత నిశ్రిత



**మెదక్, సెప్టెంబర్25,(సిరిన్యూస్)** సాధించాలనే తపన, పట్టుదలతో పాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని సాధించవచ్చని మెదక్ కు చెందిన దొంత నిశ్రిత నిరూపించింది. టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైంది.డీఎస్పీ ఉద్యోగం సాధించడంపై నిశ్రితకు కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణవాసులు శుభాకాంక్షలు తెలిపారు.

6

## సోలార్ మాఫియా వెనుక
# ఖల్ నాయక్ ఎవరు?



### తవ్వేకొద్దీ బయటపడుతున్న అవినీతి ఊటలు

- పంచాయతీలకు పన్ను రూ.కోటి ఎగనామం
- భూములు కొన్నది ఎంత ? ఉన్నది ఎంత?
- నాలా కన్వర్షన్ చేస్తే రెవెన్యూ శాఖకు మరో రూ.కోటి ఆదాయం ?

3



సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలతో అష్టకష్టాలు పెట్టి మరీ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా అధికారులు పన్నులు కట్టించుకుంటారు. అదే బడా బాబులు ఇల్లు కట్టినా.. కంపెనీ పెట్టినా వారు చూపే పచ్చ నోట్ల కట్టలకు కక్కుర్తి పడి సమస్యలేన్నీ ఉన్నా లేనట్లే భావిస్తూ వంతపాడుతారు..అందుకు మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ కంపెనీల భాగోతమే ఉదాహరణగా చెప్పవచ్చు..సోలార్ మాఫియా ఆడుతున్న నాటకంలో అధికారులు తమవంతు పాత్రను పోషిస్తున్నారు.. సామాన్యుడికో న్యాయం..అక్రమార్కులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అసలు సోలార్ ప్లాంట్ల కోసం కొనుగోలు చేసిన భూమి ఎంత? ఉన్నది ఎంత? అనేది ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉంది. ఇప్పటికే కొనుగోలు చేసిన భూముల పంచాయతీలకు రూ.కోటికి పైగా పన్ను ఎగనామం పెట్టిన సంగతి తెలిసిందే. సోలార్ ప్లాంట్లకు కొనుగోలు చేసిన భూములను నాలా కన్వర్షన్ చేస్తే రెవెన్యూ శాఖకు మరో రూ.కోటి ఆదాయం దక్కడం ఖాయమని భావిస్తున్నారు..సోలార్ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది..ఈ మాఫియా వెనుక దాగివున్న ఖల్ నాయక్ ఎవరో తేలాల్సి ఉంది.

( టేక్మాల్-సిరిన్యూస్ )

## పండగలకు పగడ్బందీగా
# ఏర్పాట్లు చేయాలి

- సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు చేపట్టాలి
- పంచాయతీ కార్యదర్శుల సేవలు బేష్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

5



## మంబాపూర్ ఎస్‌వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో..
# కార్మికుడు మృతి

- రెండు రోజులు గడుస్తున్న గోప్యంగా
- యాజమాన్యం తీరుపై మృతుడి కుటుంబ సభ్యుల ఆగ్రహం
- ఎటువంటి సేఫ్టీ లేకపోవడం వల్లే అభిషేక్ శర్మ మృతి
- గుట్టుచప్పుడు కాకుండా గోప్యంగా దాచిన పరిశ్రమ యాజమాన్యం
- పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన మృతుడి తండ్రి
- కేసు నమోదు.. దర్యాప్తు..

6






## భూభారతి పెండింగ్
# దరఖాస్తులను పరిష్కరించాలి

- తహసీల్దార్ కార్యాలయం నుండి వచ్చే ప్రతి ఫైల్ నిర్ణీత ప్రొఫార్మాలో పంపాలి
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

2

# రిజర్వేషన్లు ఖరారు

- జిల్లాలో 49 మద్యం షాపులు
- లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక
- 2025-27 నూతన మద్యం పాలసీ
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

6

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్య
- స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్
- వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- పాఠశాలల అభివృద్ధి పనులు పక్కా ప్రణాళిక ద్వారా పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్ సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** టేక్మాల్: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్, కే.జీ.బీవీ పాఠశాలలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు .గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ శిబిరంలో పిల్లల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికల తయారుచేసిన సందర్భంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రిజర్వేషన్లు ఖరారు

- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్ 25 (సిరిన్యూస్) :**తెలంగాణ నూతన మద్యం పాలసీ (2025-27)లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు రిజర్వేషన్లు లాటరీ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ,ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో బీసీ గౌడ సామాజిక వర్గానికి ( 09),ఎస్సీ సామాజిక వర్గానికి (06),ఎస్టీ సామజిక వర్గానికి ( 01)లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు పూర్తి గెజిట్ గురువారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మిగతా 33 షాపులు ఓపెన్ క్యాటగిరిలో ఉంచడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి విజయలక్ష్మి,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి నీలిమ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి పరిరక్షణకు సహకారం అందించాలి

- నేరరహిత సమాజం నిర్మిద్దాం
- డీఎస్పీ నరేందర్ గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణ, నేర రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సందర్భంగా కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పరిశీలనలో భాగంగా స్టేషన్ సిబ్బంది పని తీరు, రికార్డులను, కేసుల దర్యాప్తు తీరును పర్యవేక్షణ చేశానని, పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది కి పలు సూచనలు చేస్తూ ఫ్రెండ్లీ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలని అన్నారు. ఫిర్యాదు దారుడు మధ్యవర్తి లేకుండా నేరుగా స్టేషన్ కు వచ్చేలా ధైర్యం కలిగించాలని అన్నారు. సీసీ కెమెరాల తో నేరాలను అరికట్టగలమని, ఒక్క కెమెరా వంద పోలీసుల తో సమానమని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా గ్రామ పెద్దలతో సంప్రదించాలని అన్నారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ను అరికట్టాలని, మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాల పై, సైబర్ మోసాల పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్టేషన్ పరిధి లో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా లేవని, జాతీయ రహదారి ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని అన్నారు. రహదారి పై పోలీసులు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. గణేష్ నవ రాత్రులు, మిలాద్ ఉన్ నబీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నట్లు గానే దసరా ఉత్సవాల సందర్భంగా జరిగే దేవి నవరాత్రులు కూడా ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు. స్థానిక ఎస్ఐ బీమరి సృజన, ఏఎస్ఐ మిస్బాఉద్దీన్, రవీందర్, హెడ్ కానిస్టేబుళ్ళు మురళి, రత్నం, మల్లేశం, రఫీకుద్దీన్ సిబ్బంది పర్యవేక్షణ సందర్భంగా స్టేషన్ లో ఉన్నారు.




## నిందితునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

- 15000 రూపాయల జరిమానా
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

మెదక్ సెప్టెంబర్ 25 (సిరిన్యూస్) :
మెదక్ జిల్లాలో జరిగిన ఫోక్సో కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్షను విధించింది.ఎంచర్ల దుర్గయ్య (వయసు 58 సంవత్సరాలు) అనే వ్యక్తి 6 సంవత్సరాల బాలిక పై అఘాత్యానికి పలుపడినందుకు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ విచారణ పూర్తి చేసి,నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ₹15,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.ఈ కేసులో అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డియస్పి యాదగిరి రెడ్డి ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ సమగ్ర దర్యాప్తు జరిపి సాక్షులను ప్రవేశపెట్టారు.తీర్పు వెలువడటంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.బాలయ్య వాదన,లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్,సిడిఓ రవీందర్ గౌడ్, ఆనంద్ ల సహకారం విశేషంగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఎస్పీ డివి శ్రీనివాసరావు, మాట్లాడుతూ,బాలలపై లైంగిక దాడి వంటి ఘోర నేరాల్లో పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడరని,నిందితులు తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ప్రజల సహకారం ఉంటే మరింత వేగంగా న్యాయం సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ బాలల రక్షణకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించి,తగిన రివర్డ్ మంజూరు చేస్తానని తెలిపారు.





## సోలార్ మాఫియా వెనుక

# ఖల్ నాయక్ ఎవరు?

## తవ్వేకొద్దీ బయటపడుతున్న అవినీతి ఊటలు

సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలతో అష్టకష్టాలు పెట్టి మరీ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా అధికారులు పన్నులు కట్టించుకుంటారు. అదే బడా బాబులు ఇల్లు కట్టినా.. కంపెనీ పెట్టినా వారు చూపే పచ్చ నోట్ల కట్టలకు కక్కుర్తి పడి సమస్యలేన్నీ ఉన్నా లేనట్లే భావిస్తూ వంతపాడుతారు..అందుకు మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఏర్పాటు చేసిన సోలార్ కంపెనీల భాగోతమే ఉదాహరణగా చెప్పవచ్చు..సోలార్ మాఫియా ఆడుతున్న నాటకంలో అధికారులు తమవంతు పాత్రను పోషిస్తున్నారు.. సామాన్యుడికో న్యాయం..అక్రమార్కులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అసలు సోలార్ ప్లాంట్ల కోసం కొనుగోలు చేసిన భూమి ఎంత? ఉన్నది ఎంత? అనేది ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉంది. ఇప్పటికే కొనుగోలు చేసిన భూముల పంచాయతీలకు రూ.కోటికి పైగా పన్ను ఎగనామం పెట్టిన సంగతి తెలిసిందే. సోలార్ ప్లాంట్లకు కొనుగోలు చేసిన భూములను నాలా కన్వర్షన్ చేస్తే రెవెన్యూ శాఖకు మరో రూ.కోటి ఆదాయం దక్కడం ఖాయమని భావిస్తున్నారు..సోలార్ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది..ఈ మాఫియా వెనుక దాగివున్న ఖల్ నాయక్ ఎవరో తేలాల్సి ఉంది.

- పంచాయతీలకు పన్ను రూ.కోటి ఎగనామం
- భూములు కొన్నది ఎంత ? ఉన్నది ఎంత?
- నాలా కన్వర్షన్ చేస్తే రెవెన్యూ శాఖకు మరో రూ.కోటి ఆదాయం ?





( టేక్మాల్-సిరిన్యూస్ ) మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో వందల ఎకరాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి గత ఎనిమిది ఏళ్ల క్రితం సోలార్ నిర్మాణం చేపట్టారు. అందులో ఎంత భూమి ఉంది..? ఎన్ని ఎకరాలు నాలా కన్వర్షన్ చేశారు..? అందులో కుంటలు, చెరువులు, ప్రభుత్వ భూములు ఏమైనా ఉన్నాయా..? గ్రామ పంచాయతీలకు పన్ను చెల్లిస్తున్నారా..? అనే అనేక ప్రశ్నలకు అధికార యంత్రాంగం వద్ద సమాధానాలు లేకపోగా రికార్డుల్లో ఉన్న చూపించలేక మామూళ్ల మత్తులో నిద్రిస్తున్న ఆయా శాఖల అధికారుల తీరును గమనించాల్సిందే. టేక్మాల్ మండల పరిధిలోని సోలార్ కంపెనీలు గ్రామ పంచాయతీలకు మొత్తం కోటి 16 లక్షల రూపాయాలను కట్టవల్సిన పన్ను (ట్యాక్స్) వివరాలను డిమాండ్ నోటిసులో పంచాయతీ అధికారులు అందజేశారు. పన్ను కట్టనట్లయితే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. కాగా సోలార్ కోసం టేక్మాల్ మండలంలో ఆయా గ్రామాల్లో భూములు కొనుగోలు చేసింది. సుమారు 1500 ఎకరాలు. అందులో సోలార్ ప్లాంట్ల కోసం తీసుకున్న భూమి ఎంత..? నాలా కన్వర్షన్ చేసిన భూమి ఎంత అనే విషయానికొస్తే ముక్కున వేలు వేసుకోక తప్పదు. వందల ఎకరాల్లో ఉన్న సోలార్ కంపెనీలో కేవలం 200 ఎకరాల నాలా కన్వర్షన్ జరిగిందని తెలిసింది. పన్ను కట్టకుండా పంచాయతీలకు కోటి 16 లక్షలు ఎగ నామం పెట్టిన విషయం తెలిసిందే.

### నాలా కన్వర్షన్ కింద మరో రూ. కోటి ఎగనామం ?

సోలార్ కంపెనీలు కొనుగోలు చేసిన భూములను నాలా కన్వర్షన్ చేసుకోకుండా రెవెన్యూ శాఖకు మరో కోటి రూపాయల వరకు కుచ్చుటోపి పెట్టినట్లు స్పష్టమవుతోంది. ఇందుకు సంబంధించిన రికార్డులను ఏ అధికారిని అడిగినా ఇవ్వడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. బడా బాబుల కంపెనీ పేరుమీద ప్రభుత్వానికి సుమారు రెండు కోట్లకు పైగా ఎగనామం పెడుతున్నా పట్టించుకునే వారు లేకపోవడం శోచనీయం. మండల స్థాయి అధికారులు పదే పదే పనులు కట్టాలని ఒత్తిడి చేస్తుంటే రాష్ట్రస్థాయి అధికారుల నుంచి వత్తిళ్లు వస్తున్నట్లు తెలిసింది. కంపెనీ బడా బాబుల కాసుల వలలో చిక్కి అధికారులు వెనుకడుగు వేస్తున్నారేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టాన్ని కలిగిస్తున్నా అటు అధికారులకు ,ఇటు ప్రజా ప్రతినిధులకు, ప్రతిపక్ష నాయకులకు చీమ కుట్టినట్లయినా లేకపోవడం గమనించాల్సిన విషయమే. ఇంత పెద్ద భారీ అవినీతి వెనుక దాగిన బడ నాయకుడు ఎవరో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.



# సిరి ఆధ్యాత్మికం

## శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం







## ఓం శ్రీ మాత్రే నమః

### దేవి దశనామ స్తోత్రము

*గంగా భవానీ గాయత్రీ;*
*కాళీ లక్ష్మీ సరస్వతీ।*
*రాజరాజేశ్వరీ బాలా;*
*శ్యామలా లలితా దశ॥*
*నమస్తే శరణ్యే శివే సానుకంపే;*
*నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే।*
*నమస్తే జగద్వంద్య పాదారవిందే;*
*నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥*

# స్కందమాత

*సింహాసనగతా నిత్యం;*
*పద్మాశ్రిత కరద్వయా।*
*శుభదాస్తు సదా దేవీ;*
*స్కందమాత యశస్వినీ॥*

దుర్గామాత యొక్క ఐదవ స్వరూపము "స్కందమాత" అను పేర ప్రసిద్ధిగాంచినది. స్కందుడు అనగా కుమారస్వామి. ఈయనకు "కార్తికేయుడు" అను మరొక పేరు కలదు. ప్రసిద్ధమైన దేవాసుర సంగ్రామమున ఈయన దేవతల సేనలకు అధిపతిగా ఉండెను. పురాణములు ఈతడిని శక్తి దరుడు అని పేర్కొని, ఈయన మహిమలను వర్ణించాయి. ఈతడు మయూర వాహనుడు. స్కంద భగవానుని తల్లి అయినందున దుర్గాదేవి ఐదవ స్వరూపమునకు స్కందమాత అను పేరు ప్రసిద్ధి చెందినది. నవరాత్రి ఉత్సవములలో ఐదవ రోజున ఈ స్వరూపముతో దుర్గాదేవి ఆరాధింపబడు చున్నది. ఈ దినమున సాధకుని మనస్సు విశుద్ధ చక్రమునందు స్థిరమగును. ఈమె విగ్రహము నందు బాలస్కందుడు ఈమె ఒడిలో కూర్చొని ఉండును. స్కందమాత చతుర్భుజ. తన ఒడిలో చేరియున్న స్కందుని తన ఒక కుడి చేతితో పట్టుకొని ఉంటుంది. మరొక కుడి చేతిని పైకెత్తి పద్మమును ధరించి ఉంటుంది. ఎడమ వైపున ఒక హస్తమున అభయ ముద్రను దాల్చి, మరొక కరమున కమలమును కలిగి ఉంటుంది. ఈమె శ్వేత వర్ణ శోభిత. ఈ దేవి కమలాసనముపై విరాజిల్లుచు ఉంటుంది. కనుక "పద్మాసన"గా కూడా ప్రసిద్ధికెక్కినది. ఈమె కూడా సింహ వాహనయే.

నవరాత్రి ఉత్సవములలో ఐదవ నాటి పూజ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది ఆ పూజ మహాత్మ్మను గూర్చి శాస్త్రములు వేనోళ్ల స్లాగించుచున్నవి ఈ విశుద్ధ చక్రమునందు స్థిరమైన మనస్సు గల ఉపాసనకు లౌకిక ధోరణులు చిత్తవృత్తులు అంతరించును అతడు విశుద్ధ చైతన్య స్వరూప మార్గమున పురోగమించును అతని మనస్సు సమస్తమైన లౌకిక సాంసారిక మాయబంధముల నుండి విముక్తమగును విమట పద్మాసనమున ఆసీనైన స్కందమాత స్వరూపమున పూర్తిగా లీనమగును ఈ సమయమున సాధకుడు పూర్తిగా సావధానుడై ఉపాసన యందు ముందునకు సాగవలెను అతడు తన జ్ఞాన వృత్తుల అయింది. ఏకాగ్రతను కలిగియుండి సాధన యందు పురోగ మింపవలెను.

స్కందమాతను ఉపాసించుటవలన భక్తులు కోరికల న్నియును నెరవేరును ఈ మచ్చలోకమునందే వారు పరమ శాంతి సుఖములను అనుభవించెదరు వారి కొరకై మోక్షద్వారము నిరంతరము తెరుచుకొని ఉండును స్కందమాతకు వనర్చిన పూజలు బాలస్కం దునకును చెందును ఈ దేవిని ఆరాధించుటలో గల వైశిష్యము ఇదియే కనుక భక్తులు స్కందమాతను ఆరాధించుటకై ప్రత్యేక ధ్యాసను కలిగి ఉండవలెను ఈ దేవి సూర్య మండల్ అధిష్టాత్రి అగుట వలన ఈవెన్ ఉపాసించువారు దివ్య తేజస్సుతో స్వచ్ఛ కాంతులతో విరాజిల్లుచుందురు ఒక అలౌకిక ప్రభావం అదృశ్యముగా సర్వదా వారి చుట్టూను పరివ్యాప్తమై యుండును ఈ ప్రభావం అనుక్షణం వారి యోగక్షేమములను వహించుచుండును కనుక మనము ఏకాగ్రతతో పరమ పవిత్రమైన మనసులతో స్కందమాతను శరణు వేడుటకు ప్రయత్నించుచుండ వలెను ఈ ఘోర సంసార సాగరముల దుఃఖముల నుండి విముక్తులమై మోక్షమును సులభముగా పొందుటకు ఇంతకుమించిన ఉపాయము మానవ జాతికి మరియొకటి లేదు.

దుర్గామాత యొక్క ఐదవ స్వరూపము "స్కందమాత" అను పేర ప్రసిద్ధిగాంచినది. స్కందుడు అనగా కుమారస్వామి. ఈయనకు "కార్తికేయుడు" అను మరొక పేరు కలదు. ప్రసిద్ధమైన దేవాసుర సంగ్రామమున ఈయన దేవతల సేనలకు అధిపతిగా ఉండెను. పురాణములు ఈతడిని శక్తి దరుడు అని పేర్కొని, ఈయన మహిమలను వర్ణించాయి. ఈతడు మయూర వాహనుడు. స్కంద భగవానుని తల్లి అయినందున దుర్గాదేవి ఐదవ స్వరూపమునకు స్కందమాత అను పేరు ప్రసిద్ధి చెందినది. నవరాత్రి ఉత్సవ ములలో ఐదవ రోజున ఈ స్వరూపముతో దుర్గాదేవి ఆరా ధింపబడు చున్నది. ఈ దినమున సాధకుని మనస్సు విశుద్ధ చక్రమునందు స్థిరమగును. ఈమె విగ్రహము నందు బాలస్కందుడు ఈమె ఒడిలో కూర్చొని ఉండును. స్కందమాత చతుర్భుజ. తన ఒడిలో చేరియున్న స్కందుని తన ఒక కుడి చేతితో పట్టుకొని ఉంటుంది. మరొక కుడి చేతిని పైకెత్తి పద్మమును ధరించి ఉంటుంది. ఎడమ వైపున ఒక హస్తమున అభయ ముద్రను దాల్చి, మరొక కరమున కమలమును కలిగి ఉంటుంది. ఈమె శ్వేత వర్ణ శోభిత. ఈ దేవి కమలాసనముపై విరాజిల్లుచు ఉంటుంది. కనుక "పద్మాసన"గా కూడా ప్రసిద్ధికెక్కినది. ఈమె కూడా సింహ వాహనయే.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌదూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

- సమస్యలుంటే స్వయంగా ఫోన్ చేయండి
- సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలు చేపట్టాలి
- ప్రతి గ్రామంలో తాగునీరు, కరెంటు, విద్యుత్ దీపాలు సవ్యంగా ఉండే విధంగా చూడాలి
- పంచాయతీ కార్యదర్శుల సేవలు బేష్
- అధికారుల సమీక్ష సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



# పండగలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**కౌడిపల్లి సెప్టెంబర్ 25 ( సిరి న్యూస్) :** రానున్న బతుకమ్మ, దసరా పండగలకి అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని రైతు వేదికలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు. మండల శాఖలవారిగా అధికారులతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శులు దశరవారీగా వినిపించారు. ప్రతి సమస్యను సునీత రెడ్డి క్షుణ్ణంగా విని సమస్య విని వెంటనే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం ,మంచినీటి ట్యాంకులు, కరెంటు ,మోటార్లు పంచాయతీ భవనాలకు స్థలం చెరువు కట్టలకు చిన్న చిన్న మరమ్మత్తులు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, అంగన్వాడీ పక్క భవనాలు, ఇలా సభకు వివరించగా ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులకు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. అలాగే పూర్తి నివేదికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు నివేదిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాలు శిథిల వస్తులో ఉన్నాయని నూతన భవనాల కోసం రాష్ట్ర మంత్రులను కలిశానని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మండల ప్రభుత్వ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు వాష్ రూమ్ లో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే స్పందించి నూతన వాష్ రూముల నిర్మాణానికి ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు నెలకొన్న తనకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శుల తీరు బాగుందన్నారు. సర్పంచులు లేకపోవడంతో భారం అంతా కార్యదర్శులపై పడిందని ఒక్కొక్క కార్యదర్శి తమ స్థాయిని బట్టి ఏడు లక్షల నుండి రెండు లక్షల వరకు ఖర్చు చేయడం బాధాకరమన్నారు. పంచాయతీ కార్యదర్శులు హిస్టారితిగా ఖర్చు చేయకుండా కొన్ని వివిధ శాఖల ద్వారా ఉచితంగా వచ్చేవాటీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తుగా పల్లె దవఖానలో మందులు సిద్ధంగా ఉంచాలని అన్నారు. వచ్చే బతుకమ్మ, దసరా పండుగలకు వీధిదీపాలు, బతుకమ్మ ఘాట్లు షమీ పూజ స్థలాలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు, డిప్యూటీ తాసిల్దార్ జాహిర్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, ఏవో స్వప్న ,ఆర్ ఐ శ్రీహరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

- తహసీల్దార్ కార్యాలయం నుండి వచ్చే ప్రతి ఫైల్ నిర్ణీత ప్రొఫార్మాలో పంపాలి
- ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష
- సంగారెడ్డి కలెక్టర్ పీ.ప్రావీణ్య

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట, వెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు ఆదేశించారు. గురువారం జిల్లా లోని ఆర్ డి ఓ లు, తహశీల్దార్ల తో కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నిర్ణీత ప్రొఫార్మాలో అవసరమైన పూర్తి వివరాలు జత చేసి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ కు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు . నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత స్థలాలను పరిశీలించి విచారణ జరపాలని అధికారులకు సూచించారు. వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, జీఐఎస్ ఆధారిత సర్వే డిజిటైజేషన్ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి, భూ రికార్డులను పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనామాలు కు సంబంధించి పూర్తి వివరాలతో వచ్చిన దరఖాస్తు అన్నిటికి సంబంధించిన ఫైళ్లను అన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు .కలెక్టరేట్ వచ్చిన ఫైళ్లను కలెక్టరేట్ కు సంబంధించి సెక్షన్ అధికారులు క్షుణ్ణంగా సెక్షన్ అధికారులు వచ్చిన ఫైల్ కు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ఫైల్ నోట్లు రాసి సిద్ధం చేయాలన్నారు . ఒకవేళ ఫైల్ రిజెక్షన్ అయితే ఎందుకు రిజెక్షన్ చేశాము, అన్న వివరాలు సైతం నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు . తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయాల నుండి వచ్చిన ఫైళ్లను జిల్లా స్థాయిలో రూపొందించిన నిర్ణీత ప్రొఫార్మ ప్రకారం సంబంధిత ఫైల్స్ రానున్న 15 రోజుల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు అందుకు



అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నారాయణ ఖేడ్ సబ్ కలెకర్ ఉమా హారతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , అందోల్ ఆర్డీఓ పాండు, సంగారెడ్డి, జి.రాజేందర్, జిల్లాలోని తహసీల్దార్లు పాల్గొన్నారు.



# గ్రూప్-1 లో మెరిసిన మెదక్ బిడ్డ

- తొలి ప్రయత్నంలోనే విజయతీరాలకు
- డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన దొంత నిశ్రిత

**మెదక్, సెప్టెంబర్25,(సిరిన్యూస్)** సాధించాలనే తపన, పట్టుదలతో పాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని సాధించవచ్చని మెదక్ కు చెందిన దొంత నిశ్రిత నిరూపించింది. టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైంది. సివిల్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకున్న ఆమె టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష రాసి 502.5 మార్కులతో డీఎస్పీ ఉద్యోగం సాధించింది. డీఎస్పీ ఉద్యోగం సాధించడంపై నిశ్రితకు కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణవాసులు శుభాకాంక్షలు తెలిపారు.

### నిశ్రిత కుటుంబ నేపథ్యం..

మెదక్ పట్టణానికి చెందిన దొంత నరేందర్, శిరీష దంపతులకు నిశ్రిత ఏకైక కుమార్తె. తండ్రి నరేందర్ నీటి పారుదల శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులుగా పని చేస్తుండగా.తల్లి శిరీష గృహిణి.

### విద్యభ్యాసం..

నిశ్రిత ఆరో తరగతి వరకు హైదరాబాదులోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, పదో తరగతి వరకు మెదక్ గీతా హై స్కూల్ లో, హైదరాబాద్ లోని నారాయణ ఐఎఎస్ అకాడమీలో ఇంటర్, ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. సివిల్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకున్న ఆమె తొలి ప్రయత్నం లోనే విజయతీరాలకు చేరింది.






## మంబాపూర్ ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో..

# కార్మికుడు మృతి

- రెండు రోజులు గడుస్తున్న గోప్యంగా
- యాజమాన్యం తీరుపై మృతుడి కుటుంబ సభ్యుల ఆగ్రహం
- ఎటువంటి సేఫ్టీ లేకపోవడం వల్లే అభిషేక్ శర్మ మృతి
- గుట్టుచప్పుడు కాకుండా గోప్యంగా దాచిన పరిశ్రమ యాజమాన్యం
- పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన మృతుడి తండ్రి
- కేసు నమోదు.. దర్యాప్తు..

**గుమ్మడిదల రూరల్, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** యస్ వి యస్ పరిశ్రమలో పనిచేస్తున్న అభిషేక్ శర్మ కేబుల్ పైప్ ఫోల్డింగ్ ప్రెస్సింగ్ మిషన్ దగ్గర పని చేస్తుండగా మిషన్ లాగడంతో మిషిన్ లో పడిపోయి అభిషేక్ శర్మ మృతి చెందాడు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో యస్ వి యస్ రెఫకంప్ పారిశ్రామికలా పనిచేస్తున్న అభిషేక్ శర్మ 22 సంవత్సరాలు ఉత్తరప్రదేశ రాష్ట్రానికి చెందిన వ్యక్తి యస్ వి యస్ పరిశ్రమలో లేబర్ గా పనిచేస్తున్నాడు 24.09.2025 నాడు ఉదయం 4 గంటల 30 నిమిషాల సమయంలో కేబుల్ పైప్ ఫోల్డింగ్ ప్రెస్సింగ్ మిషన్ దగ్గరగా పనిచేస్తుండగా అకస్మాత్తుగా మిషన్ లాగడంతో అభిషేక్ శర్మ మిషన్ లో పడిపోయాడు చుట్టుపక్కల పనిచేస్తున్న లేబర్ యాజమాన్యానికి తెలుపగా అభిషేక్ శర్మ నీ వెంటనే సూరారం లోని మల్లారెడ్డి హాస్పిటల్ కి తరలించారు అక్కడ వైద్యులు చూసి చనిపోయాడని వైద్యులు తెలిపారు ఈ విషయం అభిషేక్ శర్మ కుటుంబ సభ్యులకు తెలుపగా అభిషేక్ శర్మ తండ్రి లుద్దూర్ శర్మ తనయుడు అనికేత్ శర్మ గుమ్మడిదల పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు యస్ వి యస్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అభిషేక్ శర్మ మృతిని పటాన్చెరువులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టానికి తరలించారు






# గ్రామ కార్యదర్శుల పాలన అద్భుతం



- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో పంచాయతీ కార్యదర్శుల పాలన అద్భుతమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు గురువారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన రఫిక్ ఉనిస బేగం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు కాకపోయినా గత సంవత్సరం పాలనలో నిధులు రాకుండా బంగారాన్ని కుదువ పెట్టి గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చక్కదిద్దారని ఆమె అన్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు చేసిన సేవలను కొనియాడారు గ్రామపంచాయతీ కార్యదర్శులు దాదాపు 5 లక్షల రూపాయలు అప్పుచేసి గ్రామపంచాయతీ జనాభాకు అనుగుణంగా నిధులు ఖర్చు చేశారు రెండు సంవత్సరాల నుండి పాలకవర్గాలు లేకపోవడం సంవత్సరం గడిచిపోతున్న నిధులు రాకుండా గ్రామ పంచాయితీలను నెట్టుకు వస్తున్న ఘనత గ్రామ కార్యదర్శి లో దేనిని అన్నారు గ్రామ పంచాయతీలకు మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని పరిష్కారం కోసం తాసిల్దార్ శ్రీనివాస్ గారికి సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ ఎంపీ ఓ కృష్ణవేణి ప్రత్యేక అధికారి రాధా కిషన్ మండల విద్యాధికారి ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు

**నార్సింగి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్):** మండల కేంద్రంలోని పలు ఎరువుల, విత్తనాల దుకాణాలలో స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ మిషన్ లను ఇంచార్జి మండల వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం హరి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం లో భాగంగా రైతులకు సబ్సిడీ పై యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. యాంత్రీకరణ లో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్స్, కల్టివేటర్స్, పవర్ టిల్లర్స్, రోటోవేటర్, పవర్ వీడర్, స్ట్రా బ్యాలెర్, సీడ్ కమ్ ఫెర్టీ డ్రిల్ మొత్తం మీద 49 పనిముట్లను అందిస్తామని తెలిపారు. పనిముట్ల ను ప్రభుత్వ సబ్సిడీ పై ఇస్తున్న నేపథ్యంలో అవసరం ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు కోసం పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని, ట్రాక్టర్ పరికరాలు అవసరం ఉన్న రైతులు దరఖాస్తు పత్రాల తో పాటు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను జత చేసి రైతు వేదిక లోని వ్యవసాయ కార్యాలయం లో ఈ నెల 29 లోగా అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ చిన్న సన్నకారు మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ లభిస్తుందని అన్నారు. ఇది వరకు లబ్ది పొంది ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు కాదని, వివరాలకు



మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ సూచించారు.

# మరుగునపడిన గ్రామాల పొలిమేర బోర్డులు



- బోర్డుల చుట్టూ పెరిగిన మొక్కలు
- బోర్డుల వైపు కన్నెత్తి చూడని అధికారులు

**మాసాయిపేట సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :** మాసాయిపేట మండలంలోని హకీంపేట, అచ్చంపేట, మాసాయిపేట గ్రామాలకు చెందిన పొలిమెర బోర్డులు పూర్తిగా చెట్లపొదల్లో కూరుకుపోయి కనుమరుగయ్యాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఆ గ్రామాల బోర్డుల పేర్లు కనిపించక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొలిమేర బోర్డులను ప్రయాణికులు ప్రత్యేకంగా గమనిస్తే తప్ప కనిపించని పరిస్థితి ఉన్నది. గత ప్రభుత్వ హాయంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పొలిమేర బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో పలు గ్రామాల సరిహద్దులను గుర్తించడం తేలికైంది. ప్రస్తుతం ఆ బోర్డులు అధికారుల దృష్టిలోపంతో చెట్ల పొదల్లో కూరుకుపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తేరుకొని అన్ని గ్రామాల పొలిమేర బోర్డుల చుట్టూ ఉన్న చెట్ల పొదలను తొలగించి, ప్రయాణికులకు సులువుగా కనిపించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



# 26న ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

- కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** వెల్దుర్తి పట్టణంలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం కళాశాలలో 26 సెప్టెంబర్ శుక్రవారం ఉదయం 11 గంటలకు పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలిపారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క అభివృద్ధి కోసం నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు తప్పకుండా సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఉచిత, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే పిల్లల విద్యా పురోగతి, వ్యక్తిత్వ వికాసం కొరకు కలిసి పని చేయడానికి మీ భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొని కళాశాల అభివృద్ధికి మీ సలహా సూచనలు అభిప్రాయాలను తెలియజేయాలనీ కోరారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించడం మా కళాశాల ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు..

# మహిపాల్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మనోహరాబాద్, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మి గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరీ, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, చిలుమల మదన్ రెడ్డిలు వచ్చి ఆయనను పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా, మండల వ్యాప్తంగా పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు వచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**కౌడిపల్లి సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** మండలంలోని తునికి, నాగ్సానిపల్లి ,కౌడిపల్లి, కూకుట్లపల్లి గ్రామాలలో గురువారం పీ జే టీ ఏ యు శాస్త్రవేత్తలు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం పథకం కింద వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేసిన వరి (యం టీ యూ 1010) సాగుచేసిన కొర్ర శ్రీను, రాములు, బాబయ్య, ముర్షత్ తదితరుల పంట పొలాలను సందర్శించడం జరిగింది. శాస్త్రవేత్తలు రైతు లు ఈ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. పీజేటీఏయు శాస్త్రవేత్తలు అరుణశ్రీ, కిరణ్ బాబు, నత్నయి పల్లె శాస్త్రవేత్త లక్ష్మణ్, ఏఓ స్వప్న, ఏఈఓలు సాహితి, స్రవంతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# డ్రైవరయ్యా... ఆదమరిస్తే ఆగమేనయ్యా

**• రోడ్లా నీటిమడుగు • లాఆర్అండ్‌బీ అధికారులు ఇటు వైపు చూడరయ్యా**

**మాసాయిపేట సెప్టెంబర్ 26 (సిరి న్యూస్) :**మాసాయిపేట మండల కేంద్రం నుండి అచ్చంపేట, హకీంపేట, ధర్పల్లి వెళ్లే గ్రామాల రోడ్డు మార్గం పూర్తిగా నీటి మడుగులతో దర్శనమిస్తుంది. జాతీయ రహదారిపై మాసాయిపేట మండల కేంద్రం నుండి నిత్యం పలు గ్రామాలకు చెందిన ప్రయాణికులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఈ రోడ్డు మార్గం నుండి నిత్యం భారీ స్థాయిలో భారీ వాహనాలు, లారీలు, ట్రాక్టర్లు,



టిప్పర్లు, ఆటోలు, నడుస్తున్నడంతో రోడ్డు పూర్తిగా చెడిపోయింది. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కార్లలో ప్రయాణించే వారికి కూడా ఇబ్బంది కలుగుతున్నది. పలు గ్రామాల ప్రజలు ఆటోలలో ప్రయాణిస్తూ వివిధ కంపెనీలకు కూలి పనులకు వెళుతున్న సమయంలో ప్రమాదం ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. ఈ రోడ్డు మార్గంలో ఒక వైపు నుండి ఒక వాహనం ప్రయాణిస్తే ఎదురుగా వచ్చే వాహనం ఆగిపోవాల్సిందే అని ప్రయాణికులు వాపోతున్నారు. మండల కేంద్రం నుండి ఉప్పులింగాపూర్ సుమారుగా 10 కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డుపై ట్రాక్టర్ల కేజీవీల్స్ నడవడంతో చెడిపోతుంది. భారీ వాహనాలు కారణంగా రోడ్డు పూర్తిగా చెడిపోయి, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయి ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ రోడ్డును ఆర్ అండ్ బి అధికారులు దృష్టిసారించి రోడ్డుపై రీ బీట్ వేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డి**




**నర్సాపూర్ సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఆదేశముల ప్రకారము మున్సిపల్ కమిషనర్ శ్రీ రామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం రాయరావు చెరువు వద్ద ఎల్లంకి, ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సహకారంతో "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రాయ రావు చెరువు పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం చెరువు కట్ట సమీపంలో ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరము స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కిష్టయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు అధికారులు మహేందర్ రెడ్డి, మల్లేశం, రాములు, మున్సిపల్ సిబ్బంది సల్ల మురళీ మోహన్, వినీత్, ఎల్లంకి , ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్



**కౌడిపల్లి సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్తారని సమాచారంతో గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో అంగన్వాడి టీచర్లను అరెస్టు చేశారు. అంగన్వాడి టీచర్లు కమల సుమిత్ర, నిర్మల, రజియా బేగం, నిర్మల ఉన్నారు.

# ప్రకృతే ఇలవేల్పు

- **ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**



**మెదక్ సెప్టెంబర్ 25 (సిరిన్యూస్) :** ప్రకృతిని పూజించే సంప్రదాయం తెలంగాణ ప్రజల సొంతమని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు.బుధవారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలోని వెలసిన దుర్గమ్మ ఆలయంలో ఉన్న వేప చెట్టుపై ప్రతిష్టించిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.గత 15 సంవత్సరాల క్రితం వేపచెట్టుపై అమ్మవారి విగ్రహాన్ని చెక్కి ప్రతిష్టించారు.ప్రతి యేటా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతూ గ్రామ ఇలవేల్పు గా పూజించడం ఈ గ్రామ సంప్రదాయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్ గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,హవెలి ఘనపూర్ మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్,మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,సీనియర్ నాయకులు యం ఏల్ ఎన్ రెడ్డి,కల్ల వేణు, ఏగొండ,అమ్మవారి మాల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో విశేషపూజలు




- **శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు**

**శివ్వంపేట్ సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** గూడూరు శ్రీగురుపీఠంలో భక్తులు మొట్టమొదటి దత్తావదారులు స్వామివారికి గురువారం అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరిగినది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దివ్యమూర్తులైన శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈసందర్భంగా శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదవల్లభ స్వామి జననం పరమ పవిత్రమైనదని, శ్రీపాదవల్లభుల దర్శనం భాగ్యంతో పాటు రోజంతా స్వామివారి నామస్మరణ చేస్తే సర్వ అరిష్టాలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. శ్రీసాయినాథ స్తవన మంజరి పూర్తి చేసిన రోజు అయినందున భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు.అనంతరం శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఇద్దరు సమిష్టి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో ప్రయాణించిన వారికి లక్కీడ్రా



**జహీరాబాద్. సెప్టెంబర్ 25 (సిరిన్యూస్)** : ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన వారికి లక్కీ డ్రా లో నగదు బహుమతులు దసరా పండుగను పునస్కరించుకొని ఆర్టీసీ బస్సుల లో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతులను అందించనున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ టి స్వామి గారు పేర్కొన్నారు .ఈనెల 27 నుండి అక్టోబర్ 6 వ తేదీ వరకు డీలక్స్ మరియు సూపర్ లగ్జరీ బస్సులో టికెట్ పై తమ పేరు, ఫోన్ నెంబర్ ,చిరునామ రాసి బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రా బాక్స్ లో వేయాలని సూచించారు. అక్టోబర్ 8న ఆర్టీసీ రీజినల్ ప్రాంతీయ కార్యాలయంలో లక్కీ డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు .ప్రథమ విజేతకు రూపాయలు 25 వేలు ద్వితీయ విజేతకు 15 వేలు తృతీయ విజేతకు 10 వేలు నగదు బహుమతిగా అందించనున్నట్లు తెలిపారు.

# తొమ్మిది లీటర్ల సారా పట్టివేత




**మొగుడంపల్లి : సెప్టెంబర్ 25 (సిరి న్యూస్)** : ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి బైక్ సీజ్ చేశారు..ఈ ఘటన మొగుడంపల్లి మండలంలోని జాడి మల్కాపూర్ మార్గమధ్యలో తరలిస్తున్న అక్రమంగా తరలిస్తున్న 9 లీటర్లు పట్టుకొని,అక్రమంగా నాటుసారా తరలిస్తున్న పాండు చౌహన్ అరెస్ట్ చేసి అతని నుండి బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

- **లేదంటే రాష్ట్ర ప్రభుత్వనికి గుణపాఠం తప్పదు**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం రోజున సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీ.పి.టి.ఎఫ్ ఆఫీసులో నిర్వహించడం ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ పొడపంగి నాగరాజు మాట్లాడుతూ* తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం కోస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం అని అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు 20 నెలల కాలం పూర్తయి తున్నప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో పూర్తిగా విప్లమైందన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు అలవాటు పడిన ప్రభుత్వం, విద్యాధికారులు పర్యవేక్షణ జరపకుండా గాలికి వదిలేశారు ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు ఆచరణలో అమలు జరగలేదు వలన విద్య పేద,బడుగు, బలహీన వర్గాలకు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది. రాజకీయ నాయకుల అండతో నడుస్తున్న అనుమతి లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించి ఇచ్చిన హామీని తుంగలో తొక్కింది.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను చెప్పుకోవడానికి కనీసం ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన యొక్క నియంత పాలనను కొనసాగిస్తున్నారు.విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు 8000 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు, ఉపకార వేతనాలు తక్షణమే విడుదల చేయాలి,సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రతి హాస్టల్ కు సొంత భవనాన్ని నిర్మించాలి, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని,గురుకుల లో ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాంఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ జాతీయ నాయకులు పి.మహేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, డి.శ్రీకాంత్, మంద నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, గోకినపల్లి మస్తాన్,గుర్రం అజయ్, డి.ప్రణయ్ కే.శ్రీనివాస్ కోశాధికారి రాణా ప్రతాప్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్,మాదారపు నాగరాజు, ప్రిన్స్, తీగల శ్యామ్,దీపాలక్ష్మి, ఎస్.కె అసిఫ్, గడ్డం గౌతం, హలీం పాషా, వెంకటేష్, రాజేష్, మర్రి మహేష్, శ్రీను, కార్తిక్, మునగాల మహేష్ పాల్గొన్నారు.




# నేటివ్ ఇండియన్స్ ఫోరం పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శిగా పాలడుగు జ్ఞానేశ్వర్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** నేటివ్ ఇండియన్స్ ఫోరం (ఎన్ఐఎఫ్) పర్యావరణ విభాగం జాతీయ కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ముక్తపుర్ గ్రామానికి చెందిన యువ పర్యావరణ సేవకుడు పాలడుగు జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం జ్ఞానేశ్వర్ చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శమని అభినందించారు. ఈ నియామకం ద్వారా తనపై పడిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, దేశవ్యాప్తంగా వృక్షారోపణ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి పచ్చదనం విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎఫ్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జ్ఞానేశ్వర్ నియామకంపై భవిష్యత్‌లో ఆయన మరిన్ని పర్యావరణ సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ప్రపంచ బధిరుల వారోత్సవం




సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల చివరి వారాన్ని ప్రపంచ బధిరుల వారోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటారని, ప్రపంచ బధిరులవారాని ప్రభుత్వ ఆసుపత్రి, సంగారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవం ముఖ్య ఉద్దేశ్యం బధిరుల హక్కులు, అవసరాలు, ప్రతిభ, సమస్యలపై సమాజానికి అవగాహన కల్పించడం అని తెలిపారు. మనలో చాలామంది బధిరుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోలే కపోతాం. వినలేకపోవడం ఒక శారీరక లోపం అయినప్పటికీ, అది జీవితంలో విజయాలను ఆపలేదని అనేకమంది బధిరులు తమ ప్రతిభతో నిరూపించారు. క్రీడలు, కళలు, ఉద్యోగాలు, శాస్త్ర విజ్ఞానం వంటి రంగాలలో వారు విశేషంగా రాణిస్తున్నారు అని తెలిపారు. ఈ వారోత్సవం ద్వారా మనం గుర్తించవలసిన విషయం ఏమిటంటే - బధిరులు మన సమాజంలో భాగమే, వారు కూడా సమాన గౌరవం, అవకాశాలు పొందే హక్కు కలిగి ఉన్నారు. బధిరులకు సరైన విద్యా అవకాశాలు ఇవ్వడం. ఉద్యోగాల్లో వారికి తగిన సౌకర్యాలు కల్పించడం. వారి ప్రతిభను ప్రోత్సహించి, ప్రేరణాత్మక వాతావరణం సృష్టించడం. సైన్ లాంగ్వేజ్ పట్ల అవగాహన పెంచడం. ప్రపంచ బధిరుల వారోత్సవం మనందరికీ ఒక సామాజిక బాధ్యత గుర్తు చేస్తుంది. వినలేక పోవడం ఒక పరిమితి మాత్రమే, కానీ అది వారికి సమాన హక్కులు, గౌరవం దక్కకుండా చేసే కారణం కాదు.చివరగా, మనం అందరం ఒకటే అన్న భావనతో ముందుకు సాగి, బధిరులకు తోడుగా నిలిస్తేనే ఈ వారోత్సవం యొక్క అసలు అర్థం నెరవేరుతుంది అని తెలిపారు. ఈ ఎన్ టి డిపార్ట్మెంట్ వారు పిల్లలతో ఆటలు ఆడించి వారికి బహుమతులు ఇప్పించటం జరిగింది. జడ్జి మాట్లాడుతు అందరు చట్టం పై అవగాహన కలిగి ఉండాలనీ, వీరికి కావాల్సిన న్యాయ సహాయం మా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తోంది.న్యాయ సాయం కావాల్సిన వాళ్ళు మా సంస్థ ని సంప్రదించ వచ్చు అని తెలిపారు.ఈ సదస్సు నందు న్యాయమూర్తి బి.సౌజన్య, డిప్యూటీ డి ఎం, హెచ్ ఓ శ్రీ.శశాంక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఆర్ ఎం ఓ రవి, ఈ ఎన్ టి డాక్టర్ భవ్య,తల్లి దండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి



జహీరాబాద్. సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) : మొగుడంపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాక్సుద్ పేర్కొన్నారు.గురువారం అధికారులతో కలిసి పరిశుద్ధ కార్మికులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసారు.శుభ్రతను ఒక రోజు పనిగా కాకుండా అలవాటు చేసుకోవాలని.అది ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా మాక్సుద్ పేర్కొన్నారు.ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాలు నిర్మించుకోవడమే స్వచ్ఛతా హి సేవ లక్ష్యం కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్ని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మారుతి మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో చెత్త సమస్యను నివారించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం. అధికారులు మాత్రమే కృషి చేస్తే ఫలితం ఉండదు.ప్రతి ఇంటి,ప్రతి కుటుం బం బాధ్యత వహించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి

▪ ఎంపీ రఘునందన్ రావు



జిన్నారం (సిరి న్యూస్) : జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించి స్థానికులతో కలిసి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కేంద్రంలోని మోదీ సర్కార్ మహిళా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశు భ్రతకు పెద్దపీట వేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలను అక్టోబర్ రెండో తేదీ వరకు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీటవేయాలని సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి మున్సిపల్ కమిషనర్ తిరుపతి స్థానిక నాయకులు జగన్ రెడ్డి ప్రతాపరెడ్డి రాజిరెడ్డి సుధాకర్ బుక్క బిక్షపతి మహిళలు ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు<..

# శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



సదాశివపేట. సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) : సదాశివపేట పట్టణంలోని శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబురా లు అంగరంగా వైభవంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. కళాశాల లో విద్యార్థులు తిరొక్క పువ్వులను సేకరించి తెలంగాణ సాంప్రదాయం ఉట్టి పడేలా బతుకమ్మ ను సిద్ధం చేసుకుని పూజ కార్యక్రమం నిర్వహించి, విద్యార్థినిలు బతుక మ్మ పాటలు పాడుతూ బతకమ్మ పాటలు ఆడు తూ బతుకమ్మ సంబరాలను ఘనంగా సంతో షంగా నిర్వహించుకున్నట్లు కళాశాల ప్రిన్సి పాల్ అన్నారు. తెలంగాణ ప్రాంతంలో పుట్టి ఎల్లలు ధాటి ప్రపంచానికే పరిచయమైన గొప్ప పండుగ ఈ బతుకమ్మ పండుగను కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం చాలా సంతో షంగా ఉందని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగరాజు, కళాశాల అధ్యాపకు లు అరవింద్ రావు, ప్రవీణ్ కుమార్, నర్సింలు, సతీష్ కుమార్, సంగమేశ్వర్ రెడ్డి,, జంగం మహేష్‌స్వామి, రవీందర్, నర్సింలు, మౌనిక, సౌజన్య, శ్రావణి, వైష్ణవి మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కామేశ్వరి దేవి అవతారంలో భద్రకాళీ మాత



గుమ్మడిదల, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్): దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా భక్తులకు కామేశ్వరి దేవి అవతారంలో భద్రకాళీ మాత దర్శనమిచ్చారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో శరన్నవ రాత్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. అమ్మవారికి రోజుకు అలంకరణ చొప్పున ఆలయ అర్చక బృందం అలంకరిస్తున్నారు. గురువారం అమ్మవారిని కామేశ్వరీ మాత అవతారంలో అలంకరించడంతో భద్రకాళీ మాత ఆలయానికి వచ్చిన భక్తులకు దర్శన మిచ్చింది. ఆలయ ప్రాంగణంలోని హోమగుండంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి దంపతులు భక్తుల చేత పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది సోమయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ కాలనీలో అక్రమ నిర్మాణాలు కుల్చివేత



జిన్నారం (సిరి న్యూస్) : గడ్డపో తారం మున్సిపాలిటీ పరిధిలోని అలీనగర్ గ్రామం తెలంగాణ కాలనీ సర్వేనెంబర్ 27లో అక్రమ కట్టడాల పై వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ యంత్రాంగం అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. గురువారం జిన్నారం తహసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ అక్రమంగా నిర్మించిన బేస్మెంట్లను జెసిబి తో కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూములను ఆక్రమించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పలుమార్లు కూల్చివేతలు జరిపిన మళ్లీ అక్రమార్కులు నిర్మాణాలు చేపడుతున్నారని ఈ వ్యవహారంపై కఠినంగా వ్యవహరించాలని స్థానికులు అధికారులు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలం సూచిక బోర్డును స్థానికంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# డ్రగ్స్‌ను తరిమికొట్టండి



- డ్రగ్స్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం
- అమీన్పూర్ సీఐ నరేష్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో పటేల్ గూడా లోని ఇష్ట కాలేజీలో సదస్సు జరిగింది. ఈ సదసుకు ముఖ్యఅతిథిగా అమీన్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడారు, ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు, డ్రగ్స్క అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు. డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సరహిత సమాజ నిర్మాణం కోసం అందరు పాటు పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని వారు అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు చినిస్తాయని , లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు, ఆశయాలను సాధించలేరని అన్నారు. యువత డ్రక్షకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థులు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్, న్యాయవాది విజయ్, కాలేజి డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :**సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కల్వకుంట రోడ్డులో శ్రీ పంచముఖి హనుమాన్ సాహితి రాజరాజేశ్వర దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవములు సందర్భంగా కసిని చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విటల్ నరసన్న, పరశురాం తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ బతుకమ్మ వేడుకలలో నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోనిర్వహించిన అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, పూలతో అలంకరించి గౌరమ్మకు పూజలు చేసి అటుకుల బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద టిఎన్జిఓస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరు అయి మహిళ ఉద్యోగులతో కలసి నిర్మల జగ్గారెడ్డి బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళ ఉద్యోగులు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ కు మాత్రమే స్వంతమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నదని ఆమె పేర్కొన్నారు.

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాలను అనుసరించి, మెగా పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం ఉదయం 10.30 నుండి 1.00 గంట వరకు పేరెంట్స్ మీటింగ్ ఉంటుందని, కాలేజ్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సంస్కరణలు ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, పంపిణీ విద్యార్థుల స్పెషల్ రికగ్నిటెషన్, అటెన్ డేన్స్, పోటీ పరీక్షల నిట్, ఎంసెట్ లకు సంబంధించి. ఫెసిక్స్క్, ఖానావాలా, క్లాట్ ఎగ్జామ్ ల ఆన్లైన్ క్లాస్లు జరుగుచున్నవి. హెల్ప్ ప్రోగ్రామ్ లో భాగంగా ధ్యానము, మానసిక ఒత్తిడి నివారణ, కళాశాల విద్యార్థి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉన్నా యి. అదే సమయంలో కళాశాలలకు డిజిటల్ క్లాసెస్ త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిలో భాగంగా తల్లిదండ్రులు విలువైన సూచనలు సలహాలు తీసుకుంటూ, వారి పిల్లల విద్యా ప్రగతిని, అకాడమిక్ పురోగతిని తెలపడంలో భాగంగా ఈ సమావేశం ఏర్పా టుకు తప్పకుండా రావాలని కాలేజీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర్, తోపాటు ఉపాధ్యాయ బృందం, సత్యనారాయణ, విట్టల్, ఓం ప్రకాష్, బసవరాజ్, రమేష్, ఉపాధ్యాయురాలు కవిత, గంగాధర్, జ్ఞానేశ్వర్, మోహన్, హనుమంతు, ఇమ్రాన్, విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా రావాలని కోరారు.

# పసల్వాదిలో 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (సిరి న్యూస్) :** 8 జాతీయ పోషణ మాసంలో భాగంగా పసల్వాది ప్రాథమిక పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి హాజరై గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగింది. పోషణ పంచ సూత్రాల గురించి వివరంగా చెప్పడం జరిగింది. చిరుధాన్యాల యొక్క ఆవశ్యకతను కూడా వివరించడం జరిగింది. పోషణ రూపం లేకుండా ఉండటానికి అందరూ పోషకాహార నిపుణులు సూచించిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు చిన్నారులకు అనగా 6 నెలలు నిండి 7 నెలలో ఉన్న చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని 7 నెల నుండి 2 సంవత్సరాల వరకు కూడా తల్లిపాలు పట్టించవచ్చు దానితో పాటు అదనపు ఆహారపు అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, సిడిపిఓ చంద్రకళ, సూపరిండెంట్ రజిత, సూపర్వైజర్స్, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సౌమ్య, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.